నియోజకవర్గం బీఆర్ఎస్ నేత, దుండిగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ గురువారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు(కేటీఆర్)ను నందినగర్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. *– దుండిగల్, అక్టోబర్ 17*

గాయత్రీనగర్ లో మహిళలకు జాబ్ మేళా

అల్లాపూర్, అక్టోబర్17: అల్లాపూర్ డివిజన్ పరిధి గాయత్రీనగర్‌లో శుక్రవారం మహిళల కోసం ప్రత్యేక జాబ్‌మేళా నిర్వహిస్తున్నామని నిర్మాణ్ ఎన్జీవో సంస్థ ప్రతినిధి ప్రకాశ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఆధ్యాత్మిక సంస్థ బ్రహ్మకుమారీస్‌తో సంయుక్తంగా తాము ఈ జాబ్‌మేళా ఏర్పాటు చేస్తున్నామని, ప్రముఖ ఐటీ కంపెనీలతోపాటు ఉత్పాదక రంగం, ఐటీ ఈఎస్, రిటైల్, ఫార్మా, బ్యాంకింగ్, హెల్త్ కేర్, బీపీఓ, రంగాల నుంచి అనేక కంపెనీలు రిక్రూట్‌మెంట్ చేయనున్నారని తెలిపారు. అర్హతలు కల్గిన అభ్యర్థులకు స్పాట్ ఆఫర్లు అందజేస్తారని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ఆసక్తిగల వారు గాయత్రినగర్‌లోని హరిహర దేవస్థానం సమీపంలోని ప్లాట్ నెం.42కు రావాల్సిందిగా నిర్వాహకులు కోరుతున్నారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 3గంటలోపు బాబ్ మేళా కొనసాగుతుందని, అభ్యర్థుల వయసు 18 నుంచి 28 గల వారు తమ విద్యార్హత తెలిపేలా రెజ్యూమ్‌తో రావాలంటున్నారు. వివరాలకు ఫోన్ నం.9154145 734లో సంప్రదించాలని కోరుతున్నారు.

పటాకుల దుకాణాల ఏర్పాటుకు దరఖాస్తు చేసుకోండి

దుండిగల్, అక్టోబర్ 17: దీపావళి పండుగను పురస్కరించుకుని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బతుకమ్మ ఘాట్‌ల వద్ద పటాకుల దుకాణాల (స్టాల్స్) ఏర్పాటుకు ఔత్సాహికుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మున్సిపల్ కార్పొరేషన్ మేనేజర్ పవన్ ఒక ప్రకటనలో తెలిపారు. కార్పొరేషన్ పరిధిలో మొత్తం 22 స్టాల్స్ ఏర్పాటు చేసేందుకు నిర్ణయించామని, ఆయా ప్రాంతాల్లో దుకాణాలను ఏర్పాటు చేయాలనుకునే ఆసక్తి కలవారు మున్సిపల్ కార్పొరేషన్ పేరిట రూ.60వేల విలువ చేసే డీడీలను దరఖాస్తుతో పాటు ఈనెల 20వ తేదీన సాయంత్రం 5 గంటల లోపు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో అందజేయాలన్నారు. అనంతరం 21వ తేదీన మధ్యాహ్నం 3గంటల సమయంలో డ్రా తీసి స్టాళ్లను కేటాయిస్తామన్నారు. వివరాలకు మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

కార్మికులకు అండగా ఉంటా

కష్టకాలంలో ఉండే కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని బీఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం నాయకుడు, శ్రమ శక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అన్నాడు. పటాన్‌చెరువులోని రాజ్‌కమల్ ట్రాన్స్‌పోర్టలో పని చేస్తున్న ఎస్‌కె.ఇబ్రహీం.. యాజమన్యం పెట్టిన ఇబ్బందులను భరించలేక ఉద్యోగం మానేశాడు. అతని రెండు నెలల జీతం డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టగా, బాధితుడు కార్మిక విభాగం నాయకుడు రవిసింగ్‌ను ఆశ్రయించాడు. కాగా, గురువారం సంస్థ యాజమాన్యంతో మాట్లాడి అతనికి రావాల్సిన జీతం డబ్బులు రూ.60 వేలు ఇప్పించాడు. కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్ తదితరులున్నారు.

– కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 17

మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా నరేందర్‌రాజు

మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా దూలపల్లి పీఏసీఎస్ చైర్మన్ గరిశె నరేందర్‌రాజు గురువారం బాధ్యతలు స్వీకరించారు. నామినేటెడ్ పదవుల విస్తరణలో భాగంగా మేడ్చల్ జిల్లా మార్కెట్ కమిటీలో ప్రస్తుతం దూలపల్లి పీఏసీఎస్ చైర్మన్‌గా కొనసాగుతున్న గరిశె నరేందర్‌రాజుకు కుత్బుల్లాపూర్ నుంచి అవకాశం దక్కించుకున్నారు. గురువారం జరిగిన పదవీ ప్రమాణ స్వీకారంలో భాగంగా డైరెక్టర్ పదవీ బాధ్యతలను స్వీకరించుకున్నారు. అభిమానులు, పార్టీ శ్రేణులు గరిశె నరేందర్‌రాజుకు కృతజ్ఞతలు తెలిపారు.

– కుత్బుల్లాపూర్, అక్టోబర్17

కొంపల్లిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 17: కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్‌లతో పాటు కౌన్సిలర్లు, అధికారులతో కలిసి గురువారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రూ.61 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, పార్కుల అభివృద్ధి పనులను ప్రారంభించారు. రూ.10లక్షల వ్యయంతో 10వ వార్డులో పార్కు సుందరీకరణ, 14వ వార్డులో రూ.10 లక్షల వ్యయంతో ఓపెన్ జిమ్, 15వ వార్డులో రూ.17 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం, 17వ వార్డులో రూ.24 లక్షల వ్యయంతో భూగర్భడ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, పనులను నాణ్యతతో పాటు త్వరితగతిన పూర్తి చేసేలా తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సంబంధిత కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రత్నావత్ గంగయ్యనాయక్, దూలపల్లి మాజీ సర్పంచ్ చింతల దేవేందర్, కౌన్సిలర్ డప్పు కిరణ్‌కుమార్, కమిషనర్ శ్రీహరితో పాటు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్ తదితరులు

కాంట్రాక్ట్ అసోసియేషన్ నూతన కమిటీ

కుత్బుల్లాపూర్–గాజులరామారం జంట సర్కిళ్ల కాంట్రాక్ట్ అసోసియేషన్ నూతన కమిటీ ఏర్పాటు గురువారం ఏకగ్రీవంగా జరిగింది. ఈ కమిటీ అధ్యక్షులుగా రేపన్ గిరిబాబు, చైర్మన్‌గా ముత్యాలు, సలహాదారులుగా జి.గణేశ్, వేముల సురేశ్, విజయసాగర్‌రెడ్డి, అధ్యక్షులుగా రేపన్ గిరిబాబు, కార్యనిర్వాహక అధ్యక్షులుగా వీర్ల సాయిబాబా, ఉపాధ్యక్షులుగా పబ్బా నరేశ్‌కుమార్, కె.నర్సింహ, ప్రధాన కార్యదర్శిగా ఎన్.ప్రసాద్‌నాయక్, సహాయ కార్యదర్శిగా వి.మల్లేశ్, కోశాధికారిగా టి.వెంకటేశ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కె.దేవరాజులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను కలిశారు. నూతన కమిటీ సభ్యులను అభినందించారు.

ఎమ్మెల్యేను కలిసిన బీఆర్ఎస్ పార్టీ నేతలు

కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు పార్టీ సీనియర్ నేతలు గురువారం తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేతలు సంపత్ మాధవరెడ్డి, గుమ్మడి మధుసూదన్‌రాజు, సుధాకర్‌గౌడ్, నరేందర్‌రెడ్డి, సూదుల సంపత్‌గౌడ్, తోకల నగేశ్‌రెడ్డి, ఎల్లయ్యగౌడ్, రాంచంద్రారెడ్డి పాల్గొన్నారు.

పోచమ్మ దేవాలయంలో ఎమ్మెల్యే పూజలు

భవానీనగర్‌లో పోచమ్మతల్లి దేవాలయం 25వ వార్షికోత్సవ ఘనంగా జరిగింది. గురువారం వేదపండితులు నిర్వహించిన పూర్ణకుంభ కార్యక్రమానికి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మూసాపేట మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్‌లు హాజరై అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం వారు తీర్థ ప్రసాదాలు స్వీకరించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు గౌసుద్దీన్, అంబటి శ్రీనివాస్, రాజు, వేణు, యాదగిరి, రాము, విష్ణు, అరుణ్, జైరాజ్, వినోద్, సంజయ్ పాల్గొన్నారు. *– బాలానగర్, అక్టోబర్ 17*

చిత్రతో పనిచేసిన అనుభవం మరువలేనిది

చిత్రామృతం పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్

మాదాపూర్, అక్టోబర్ 17: ప్రముఖ గాయని చిత్రతో కలిసి పనిచేసిన అనుభవాన్ని ఎన్నటికీ మరువలేనిదని ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్ అన్నారు. ప్రముఖ గాయని కేఎస్ చిత్ర 45 ఏండ్ల ప్రస్థానాన్ని మాదాపూర్‌లోని జూబ్లీ రిడ్జ్ హోటల్‌లో గురువారం చిత్రామృతం పేరుతో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్ విచ్చేసి కేఎస్ చిత్రతో కలిసి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ.. చిత్రతో కలిసి పనిచేసిన అనుభవాన్ని ఎన్నటికీ మరువలేనదన్నారు. ఆమె వినయం, వృత్తిపరమైన నిబద్ధత గురించి మాట్లాడుతూ.. బావోద్వేగానికి గురయ్యారు. ఆమెతో కలిసి పనిచేసిన ప్రతి ఒక రిపై చెరగని ముద్ర వేశారన్నారు. ఇండియన్ ఐడల్ తెలుగు నుంచి రజిని, దృతి, పూర్ణిమ, వల్లభ, కుశాల్, సాయి మాధవ్‌లు చిత్ర ప్రసిద్ధ పాటలతో అలరించారు. అనంతరం డిసెంబర్ 22న శిల్పకలాళా వేదికలో చిత్రామృతం కచేరిని నిర్వహించనున్న నేపథ్యంలో చిత్రతో కలిసి ఆర్పీ పట్నాయక్ చిత్రామృతం పోస్టర్‌ను ఆవిష్కరించారు.

ఎల్లమ్మ చెరువు సుందరీకరణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గాంధీ

ఎల్లమ్మ చెరువు పూర్తి స్థాయిలో సుందరీకరణ

మియాపూర్, అక్టోబర్ 17 : చెరువులను పూర్తిస్థాయిలో సుందరీకరించి ప్రజలకు ఆహ్లాదాన్ని అందించేలా తీర్చిదిద్దే లక్ష్యంతో కృషి చేస్తున్నట్లు పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పేర్కొన్నారు. ఎల్లమ్మ చెరువును వీలైనంత త్వరగా సుందరీకరించి అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. రూ.2.74కోట్లతో చేపడుతున్న ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ చెరువు సుందరీకరణ పనులను ఆయన గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. చెరువులోకి మురుగు నీరు రాకుండా డైవర్షన్ ఛానళ్ల ద్వారా డ్రైన్లలోకి మళ్లించే పనులతో పాటు శుభ్రమైన వర్షపు నీటిని చెరువులలోకి చేరేలా వరద నీటి కాలువలను అందుబాటులోకి తీసుకవస్తామన్నారు. పటిష్టమైన చెరువు కట్ట, వాకింగ్ ట్రాక్, పచ్చదనం, ఆటపరికరాలు, కుర్చీలు వంటి వసతులను కల్పించనున్నట్లు గాంధీ పేర్కొన్నారు. ఎర్రగడ్డ శ్రీనివాస్ పాల్గొన్నారు.

సీఎం సహాయనిధితో ఉచిత వైద్యం..

భారతీనగర్ డివిజన్‌కు ఎంఐజీ కాలనీకి చెందిన సాయినాథ్‌కు అత్యవసర వైద్య సేవల నిమిత్తం సీఎం సహాయ నిధి కింద మంజూరైన రూ.18వేల ఆర్థిక సాయం చెక్కును ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ గురువారం తన నివాసంలో అందించారు. ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజల ఆరోగ్యానికి సీఎం సహాయ నిధి భరోసాగా నిలుస్తున్నదని, ఈ పథకం సాయంతో కార్పొరేట్ దవాఖానలో ఉచిత వైద్య సేవలు పొందుతున్నారన్నారు. కార్యక్రమంలో గంగాధర్, అనీల్‌రెడ్డి, రాజేందర్, కాశీనాథ్, క్రాంతి, మంజుల పాల్గొన్నారు.

ముగిసిన కొత్తగూడ గ్రామ బొడ్రాయి ప్రతిష్ఠాపన

శేరిలింగంపల్లి మండల పరిధి కొత్తగూడ గ్రామంలో నాభిశిల(బొడ్రాయి) ప్రతిష్ఠాపన ఉత్సవాలు ముగిశాయి. చివరి రోజున గురువారం గ్రామస్తులు బోనాల ఊరేగింపును నిర్వహించారు. సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా శాస్త్రోక్తంగా బొడ్రాయి ప్రతిష్ఠాపన నిర్వహించడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి గ్రామ కమిటీ ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

– కొండాపూర్, అక్టోబర్ 17

వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరి అదృశ్యం

బాలానగర్, అక్టోబర్ 17: వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు అదృశ్యమయ్యారు. మానసిక స్థితి సరిగాలేని ఓ వ్యక్తి ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగిరాలేదు. ఘటన బాలానగర్ పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది. సీఐ నర్సింహ రాజు తెలిపిన ప్రకారం.. బాలానగర్ పారిశ్రామికవాడ టెక్నోక్రాట్ (టీఐఈ)లో నివాసముండే మహ్మద్ తాఫిక్ హుస్సేన్ (42)మానసిక స్థితి సరిగాలేదు. కొంతకాలంగా మందులు వాడుతున్నాడు. రోజు మాదిరిగానే ఈనెల 13న ఉదయం 7 గంటల సమయంలో బయటకు వెళ్లి తిరిగి రాలేదు. అతడి ఆచూకీ కోసం పరిసర ప్రాంతాలు, బంధువుల వద్ద గాలించినా ఫలితం లేకపోవడంతో సోదరుడు బాలానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తాఫిక్ హుస్సేన్(ఫైల్)

మదీనాబాషా (ఫైల్)

కుత్బుల్లాపూర్‌లో...

కుత్బుల్లాపూర్,అక్టోబర్ 17 : ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన ఘటన పేట్ బషీరాబాద్ పీఎస్ పరిధిలో గురువారం వెలుగులోకి చోటు చేసుకున్నది. ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ వివరాల ప్రకారం.. సుచిత్రలోని రాఘవేంద్రనగర్ కాలనీకి చెందిన షేక్ మదీనా బాషా(43) వృత్తిరీత్యా టైలరింగ్ చేస్తుండగా.. గత కొంతకాలం నుంచి మానసికంగా ఇబ్బంది పడుతూ బయటకు వెళ్లి ఇంటికి చేరుకోలేదు. వెతికినా ఫలితం లేకపోవడంతో కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రభుత్వ భూమిలో వెంచర్-ఓఎల్ ఎక్స్‌లో అమ్మకాలు

రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు

దుండిగల్, అక్టోబర్ 17: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారంలోని సర్వే నంబర్ 307, బాలయ్యబస్తీని ఆనుకొని ఉన్న 150కోట్లు విలువ చేసే 16 ఎకరాల ప్రభుత్వ భూమి(క్వారీ)ని కబ్జాదారుల నుంచి కాపాడాలని బీజేపీ నేతలు డిమాండ్ చేశారు. గురువారం కుత్బుల్లాపూర్ తహసీల్దార్ కార్యాలయంలోని డిప్యూటీ తాసీల్దార్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ.. గాజులరామారంలోని సర్వే నం.307, బాలయ్యబస్తీనీ ఆనుకొని గతం లో ప్రభుత్వం మైనింగ్ కోసం లీజు ఇచ్చిన కొండ ప్రాంతాన్ని మట్టితో చదును చేయడంతోపాటు సంబంధించిన 16ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసిన అక్రమార్కుడు 477 ప్లాట్లతో అక్రమ వెంచర్ చూపిస్తూ పేద ప్రజలకు అమ్మడానికి ప్రయత్నాలు చేస్తున్నాడని ఆరోపించారు. ఈ ప్లాట్లను అమ్మేందుకు ఓఎల్ఎక్స్‌లోనూ ప్రకటనలు జారీ చేశారన్నారు.కొంత కాలంగా గాజులరామారంలోని దాదాపు 900ఎకరాల ప్రభుత్వ భూములను ఆక్రమించి,అక్రమ లేఔట్ వేసి పేదలకు అంటగట్టిన భూ కబ్జాదారులు తాము బాగానే వెనుకేసుకున్నారని, సర్వే నం.307 లోని 16 ఎకరాల ప్రభుత్వభూమి విలువ దాదాపు రూ.150కోట్లు ఉంటుందని, ఆ ఆస్తిని అక్రమ మార్గంలో కొట్టేసి, లేఔట్ చేసి పేదలకు విక్రయించే ప్రయత్నం చేస్తున్న అక్రమార్కుడిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అక్కడే 'ఇది ప్రభుత్వ భూమి' అనే బోర్డును ఏర్పాటు చేయడంతో పాటు ప్రభుత్వ స్థలం చుట్టూ ఫెన్సింగ్ వేసి రక్షించాలని కోరారు. శ్రీనివాస్‌గౌడ్,అరుణ్ రావు, చందు, బలరాం పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

సమీక్షలో మహిళాప్రజాప్రతినిధుల భర్తలు కూర్చోవడంపై స్థానికులు అభ్యంతరం

దుండిగల్,అక్టోబర్17:పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని,అధికారులంతా సమన్వయంతో పని చేస్తూ ఎప్పటికప్పుడు అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తూ ఉండాలని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలన్ నీలాగోపాల్ రెడ్డి అన్నారు. ప్రగతినగర్‌లోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో గురువారం మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి అధ్యక్షతన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్‌లలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులపై చర్చించారు. అదే విధంగా పెండింగ్‌లో ఉన్న పనుల వివరాలు తెలుసుకున్న మేయర్ అందుకు గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఆయా డివిజన్‌లల్లో ఏర్పాటు చేయాల్సిన మౌలిక సదుపాయాలపై సమీక్ష సమావేశంలో చర్చించారు. సమావేశంలోడిప్యూటీ మేయర్ ధనరాజ్‌యాదవ్, పలువురు కార్పొరేటర్లు,కోఆప్షన్ సభ్యులు, ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సమీక్ష సమావేశంలో పాల్గొన్న మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి తదితరులు

సమీక్షలో నేతలెందుకు...?

కాగా, గురువారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి అధ్యక్షతన, ఆమె చాంబర్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కాంగ్రెస్ నేతలు పాల్గొనడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. కేవలం అధికారులు, ప్రజాప్రతినిధులు మాత్రమే పాల్గొనాల్సిన సమీక్ష సమావేశంలో మహిళా ప్రజాప్రతినిధుల భర్తలు పాల్గొనడం పట్ల పలువురు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి..

ప్రజాసమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తున్నానని మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి అన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్‌లకు చెందిన ప్రజలతో పాటు డబుల్‌బెడ్‌రూం ఇండ్ల లబ్ధిదారులు గురువారం మేయర్‌ను బాచుపల్లి హిల్‌కౌంటీలోని ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి

కుత్బుల్లాపూర్,అక్టోబర్17 : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయనున్న ఆరు గ్యారెంటీల్లో అర్హులైన లబ్ధిదారులను గుర్తించేందుకు క్షేత్రస్థాయిలో కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని కాంగ్రెస్ పార్టీ కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు బైరి ప్రశాంత్‌గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం కొంపల్లిలోని ఏఎంఆర్ గార్డెన్‌లో జరిగిన ముఖ్య నేతల సమావేశంలో ఇందిరమ్మ ఇండ్ల స్కీం కమిటీ ఏర్పాటుపై చర్చించున్నారు. కార్యక్రమంలో కొంపల్లి మాజీ సర్పంచ్ జెమ్మి దేవేందర్, కౌన్సిలర్ శివకుమార్‌గౌడ్, పాక్స్ డైరెక్టర్ డప్పు నరేందర్, మాజీ వార్డు సభ్యులు కావాలి గోపాల్, సన్న శ్రీనివాస్, మాజీ కో–అప్షన్ మెంబర్ ఇబ్రహీం, నాయకులు సుదర్శన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, నాగరాజ్‌యాదవ్, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి

కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 17:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేసి, విద్యార్థులు విద్యా సంవత్సరం నష్టపోకుండా చూడాలని జేఎన్‌టీయూహెచ్ ప్రొటెక్షన్ ఫోర్స్ విద్యార్థి సంఘం నాయకుడు రాహుల్‌నాయక్ డిమాండ్ చేశారు. గురువారం వర్సిటీలో మాట్లాడుతూ.. తెలంగాణలో విద్యార్థుల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. 2020–21నుంచి ప్రభుత్వం విడుదల చేయాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు, మెస్‌చార్జీలను విడుదల చేయడంలేదన్నారు. రాష్ట్రంలో రూ.8,350 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని, కోర్సులు పూర్తైన విద్యార్థులు అప్పులు చేసి.. తమ ధ్రువ పత్రాలను తీసుకుని ఉన్నత చదువులకు, ఉద్యోగాలకు వెళ్తున్నారన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో డిగ్రీ, పీజీ, ఫార్మసీ కళాశాలల యాజమాన్యాలు కళాశాలలను మూసివేసి నిరసన తెలుపుతున్నారని, విద్యార్థులు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, యుద్ధ ప్రాతిపదికన ఫీజ్ రీయింబర్స్‌మెంట్ బకాయిలను, హాస్టల్ మెస్ చార్జీలను విడుదల చేయాలని కోరారు. విద్యార్థి నాయకులు శివకృష్ణ, అనీష్ కుమార్, అర్జున్‌గౌడ్, చంద్రశేఖర్ పటేల్, సాయికుమార్‌రాథోడ్, బ్రహ్మంగౌడ్ ఉన్నారు.

స్కాలర్‌షిప్‌లు విద్యార్థుల హక్కు

మాదాపూర్,అక్టోబర్ 17: రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని బీజేవైఎం రంగారెడ్డి జిల్లా కన్వీనర్ నిఖిల్ చారి అన్నారు. పేద విద్యార్థులకు ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయకపోవడంతో బీజేవైఎం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ ఓ ప్రకటన చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్స్, స్కాలర్‌షిప్‌లు విద్యార్థుల హక్కు అని, ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

జేఎన్‌టీయూహెచ్ వర్సిటీలో మాట్లాడుతున్న విద్యార్థి సంఘం నేతలు

కూకట్‌పల్లి మండల ఆర్యవైశ్య సంఘం ప్రమాణ స్వీకారం

కేపీహెచ్‌బీ కాలనీలోని శ్రీవాసవి కన్యకపరమేశ్వరి ఆలయంలో కూకట్‌పల్లి మండల ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకుడు చెరుకు కుమారస్వామి, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు పి.ప్రకాశ్, ప్రధాన కార్యదర్శి ఉప్పల చంద్రశేఖర్, మాజీ మండల అధ్యక్షుడు పూర్ణచందర్‌రావు హాజరయ్యారు. ఈ వేదికపై ఏకగ్రీవంగా ఎన్నికైన మండల నూతన కమిటీ అధ్యక్షుడు దుద్దెల పుల్లయ్య, ప్రధాన కార్యదర్శి లగిశెట్టి వేణు, కోశాధికారి బిలగంటి శ్రీనివాస్‌లతోపాటు కమిటీ సభ్యులంతా ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో మండలంలోని పలు డివిజన్‌లకు చెందిన ఆర్యవైశ్యులు పాల్గొన్నారు. *– కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 17*

అయ్యప్ప భక్తులకు అన్నసమారాధన అభినందనీయం

అయ్యప్ప భక్తులకు మధ్యాహ్నం భిక్ష(అన్నసమారాధన)తో పాటుగా ఉద్యోగస్తుల కోసం ప్రత్యేక ప్రసాదాన్ని అందించడం అభినందనీయమని కేపీహెచ్‌బీ కాలనీ కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు అన్నారు. గురువారం కేపీహెచ్‌బీ కాలనీ 3వ ఫేజ్‌లోని పోచమ్మ దేవాలయంలో భక్తసమాజం ఆధ్వర్యంలో ఉద్యోగస్తులకు ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వాములకు అన్నసమారాధనను కార్పొరేటర్ ప్రారంభించి మాట్లాడారు. అయ్యప్ప మాలధారణ చేసిన స్వాములకు నియమనిష్టలతో భిక్షను తయారు చేసి అందించడం గొప్ప విషయమన్నారు. ఈ అన్నసమారాధన జనవరి 10వ తేదీ వరకు కొనసాగుతుందని భక్తసమాజం సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో భక్తసమాజం సభ్యులు బీఎస్ఎన్‌రాజు, బుట్టో రాంబాబు, నూతి రాంబాబునాయుడు తదితరులు ఉన్నారు. *– కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 17*

ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్ అభివృద్ధికి పెద్దపీట

ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్ అభివృద్ధికి పెద్ద పీట వేయనున్నట్లు డివిజన్ కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ అన్నారు. గురువారం జీహెచ్ఎంసీ ఏఈ ఆశ, కాలనీవాసులతో కలిసి ఆయన పీవీ ఎన్‌క్లేవ్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పీవీఎన్‌క్లేవ్‌లో కాలనీవాసుల సంక్షేమం కోసం ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయడంతో పాటు పాత భవనానికి మరమ్మతులు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో కాలనీవాసులు వేణుగోపాల్, సుధాకర్, విజయ్‌కుమార్, మల్లేశ్ యాదవ్, చందు యాదవ్, బుర్రి యాదగిరి తదితరులు పాల్గొన్నారు. పీవీఎన్‌క్లేవ్‌లో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని ఓల్డ్‌బోయిన్‌పల్లి జీహెచ్ ఎంసీ అధికారులకు సూచించారు. *– బాలానగర్, అక్టోబర్ 17*

ఆలయానికి రూ. 50